క్లుప్తంగా

పాలిటెక్నిక్ ఫలితాల్లో మొదటిస్థానం


జయలక్ష్మి


షాయిస్తాఫిర్దోస్

హిందూపురం: పాలిటెక్నిక్ మొదటి సంవత్సర ఫలితాల్లో హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ హరీష్ బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం విడుదలైన డి.ఫార్మసీ విభాగపు మొదటి సంవత్సర పరీక్ష ఫలితాల్లో హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని పి. జయలక్ష్మి 1000కి 985 మార్కులు సాధించగా ఎస్.షాయిస్తా ఫిర్దోస్ 975 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. అలాగే కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు 90శాతం పైగా మార్కులు సాధించారన్నారు.

వైభవంగా గోపాలకృష్ణ రథోత్సవం


గోరంట్లలో గోపాలకృష్ణుని పల్లకీ మోస్తున్న సీఐ శేఖర్

గోరంట్ల: గోరంట్లలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి, యాదవ సంఘం ఆధ్వర్యంలో గోపాలకృష్ణ రథోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాత స్టేట్ బ్యాంకు ప్రాంగణంలో ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో గోపాలకృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం గోపాలకృష్ణుడి విగ్రహాన్ని అశ్వమేథ రథంపై ఉంచి పట్టణ వీధుల్లో ఊరేగించారు. స్థానిక సీఐ శేఖర్ స్వయంగా పల్లకీమోసి రథోత్సవాన్ని ప్రారంభించారు.

నిబంధనలు పాటించాలి


మెకానిక్‌లకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

సోమందేపల్లి: నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు హారన్‌లు బిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్‌బాబు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మెకానిక్‌లకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. గత కొద్ది రోజులుగా మండల కేంద్రంలో కొందరు యువకులు బైక్‌లతో న్యూసెన్స్ సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మడకశిర: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత అక్రమ్ తండ్రి ఉస్మాన్‌ఖాన్(82) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప సోమవారం ఉస్మాన్‌ఖాన్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా మృతుడి కుమారులు అక్రమ్, అన్వర్‌ను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు కూడా సంతాపంత తెలియజేశారు.

విశ్వసనీయతకు మారుపేరు ఎల్ఐసీ

మడకశిర: విశ్వసనీయతకు ఎల్ఐసీ మారుపేరని జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు భూతన్న తెలిపారు.పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో సోమవారం ఎల్ఐసీ 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.5 కోట్ల బిజినెస్‌తో ప్రారంభమైన ఎల్ఐసీ ఈరోజు రూ.3,650 కోట్ల బిజినెస్‌కు చేరుకుందని తెలిపారు. ఎల్ఐసీ సంస్థ అధికారులు భూతన్నను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఎం, డీఓలు, ఏజెంట్లు, పాలసీదారులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ


మొక్క నాటి మట్టి పోస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు

మడకశిరరూరల్: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆర్ అనంతపురం గ్రామ సమీపంలో బంజారు భూమిలో ఉపాధి హామీ కింద బ్లాక్ ప్లాంటేషన్ (చింత, నేరేడు మొక్కలు నాటే) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఏపీడీ లక్ష్మీనారాయణ, ఏపీఓ శ్రీకాంత్‌గౌడ్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


హిందూపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక


రొళ్లలో అన్నదానం చేస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప, జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు


పెనుకొండలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శంకరనారాయణ


టీచర్స్‌కాలనీలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్

రాజన్నా.. నిను మరువలేమన్నా..

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి రైతు బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఇంకా నిలిచే ఉన్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ , 108 వాహనాలు, జలయజ్ఞం ఇలా ఒక్కటేంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ఆయన పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ప్రజలు మరోసారి గుర్తు చేసుకుంటున్నారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- నివాళులర్పించిన పార్టీ శ్రేణులు, అభిమానులు

హిందూపురం: సంక్షేమ పథకాలతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ అన్నారు. వర్ధంతిని పురస్కరించుకుని హిందూపురం టీచర్స్‌కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి నవీన్‌నిశ్చల్ గజమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేసిన పనిపనులు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. అలాంటి మహనీయులు మనమధ్యలేకపోవడం విచారకరమన్నారు. రాజన్న ఆలోచనలు, ఆశయ సాధన కోసం ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తున్న జగనన్న వెంట నడవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఎంపీటీసీ షామింతాజ్, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు సల్మాన్, నాగభూషణం నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని, తెలుగు రాష్ట్ర ప్రజలు రాజనన్నను మరవలేరని హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జి టీఎన్ దీపిక అన్నారు. హిందూపురంలో దీపిక ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ రాయలసీమలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రాజెక్టులు, పథకాలతో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయం రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మన్సూర్, రాము, కౌన్సిలర్లు జయప్ప, షాజియా, ఆసీఫ్, రామచంద్ర, శివ, నాగేంద్రబాబు, శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లు రమేష్, శ్రీనివాసరెడ్డి, అశ్వర్థ నారాయణరెడ్డి, ఆదేప్ప, ధనుంజయ్యరెడ్డి, తిప్పేరుద్రయ్య, జేసీఎస్ కన్వీనర్ గిరి, చంద్‌బాషా, మూర్తి, ప్రణయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మా రాజు

మనసున్న మహారాజు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని హిందూపురం మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి గుర్తుచేశారు. స్థానిక రహమత్‌పురంలోని హిమసీ కోల్డ్ స్టోరేజ్ ఆవరణలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి,రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి ఫైరోజ్, కౌన్సిలర్ షాజియా, జయప్ప, నాగేంద్రబాబు, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ అశ్వర్థరెడ్డి, రాజారెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, మండల కన్వీనర్ రాము ఆధ్వర్యంలో మిట్టమీదపల్లిలోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేసీఎస్ కన్వీనర్ కన్వీనర్ గిరి, శ్రీరాంరెడ్డి, కోఆప్షన్ మెంబర్ చాంద్‌బాషా, సర్పంచులు మూర్తి , కోటిపి ఆదెప్ప, ఎంపీటీసీలు, నంజప్ప, జగన్నాథ్, రంగనాథ్, చంద్ర, తిప్పే రుద్రయ్య, అప్పిరెడ్డి,నాగరాజు, అహ్మద్‌బాషా, రామాంజి, సుబ్బిరెడ్డి, అబూబక ర్, తిమ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, దేవరాజ్,రామాంజి, బాలు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఉదయం ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నేతలు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, మద్దిపి లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు శంకర్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, నాయకులు దివాకర్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, షాకీర్, అయూబ్, పాలేపల్లి సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి , సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


హిందూపురంలో మాజీ సమన్వయకర్త కొండూరువేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


మిట్టమీదపల్లిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు చౌళూరు మధుమతిరెడ్డి, మండల నాయకులు

లేపాక్షి: మండల కేంద్రంలోని బస్టాండులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచ్‌లు ఆదినారాయణ, మంజునాథ్, ఎంపీటీసీ సభ్యులు ఆదినారాయణ, కోఆప్షన్ సభ్యుడు బషీర్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు నారాయణస్వామి, నాయకులు చలపతి, గోపాలప్ప, శ్రీనివాసరెడ్డి, తిప్పన్న, గంగప్ప, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహానేతకు నివాళులర్పించిన శంకరనారాయణ

పెనుకొండ: మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ స్వగృహంలో వైఎస్సార్ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి శంకరనారాయణ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. అలాంటి మహానేత మళ్లీ పుట్టాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫారూక్‌ఖాన్, రామ్మోహన్‌రెడ్డి, వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, ఫరీద్, నాగలూరుబాబు, వెంకటరామిరెడ్డి, నాయుడు, కౌన్సిలర్ భాస్కర్‌నాయక్, శంకరరెడ్డి, నాయుడు, సద్దాం, ఉప్పర నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పేద ప్రజల గుండెల్లో వైఎస్సార్‌ది చెరగని ముద్ర అని రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, కౌన్సిలర్ సుధాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ తెలిపారు. సోమవారం పట్టణంలోని మడకశిర రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ బోయ సునీల్, మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చెన్నకేశవ, కొండలరాయుడు, యాసిన్, మావటూరు సర్పంచ్ నాగరాజు, కౌన్సిలర్ శేషాద్రి, ఎంపీటీసీ శివయ్య, అంజినరెడ్డి, మహేష్‌రెడ్డి, రేపటి గణేష్, బోయబాబు, నటేష్, కృష్ణారెడ్డి, చండానాయక్, వెంకటేష్, జయశంకరరెడ్డి, తిమ్మారెడ్డి, కిష్టప్ప, వరలక్ష్మి, మాజీ సర్పంచ్ రాజగోపాలరెడ్డి, సోమశేఖరరెడి పాల్గొన్నారు.


లేపాక్షిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గోరంట్ల: గోరంట్ల మండల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి సోమవారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో గుమ్మయ్యగారిపల్లి సర్కిల్‌కు చేరుకొని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. రాజశేఖరరెడ్డి పెద ప్రజల అభ్యున్నతికోసం చేసిన సేవలను కొనియాడారు.

రొద్దం: రొద్దం మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, ఎంపీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. నాయకులు బి.నారాయణరెడ్డి, ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ షఫీవుల్లా, రాజ్‌గోపాల్‌రెడ్డి, సర్పంచులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి: పరిగి మండలంలో వైఎస్సార్ వర్ధంతి సోమవారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీపీ రమణ తదితరుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: సోమందేపల్లిలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీపీ గంగమ్మ, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, సోము, సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప, మాజీ సర్పంచులు రమాకాంత్ రెడ్డి, కంబాలప్ప, లక్ష్మీనరసప్ప పాల్గొన్నారు.


చిలమత్తూరులోని మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పరిగిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ శ్రేణులు


సోమందేపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


గోరంట్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న నాయకులు


పెనుకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రొద్దంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


గుడిబండలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


అమరాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు


అగళిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

పేదల పెన్నిధి వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేదల పెన్నిధి అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తండ్రి బాటలోనే ఆయన తనయుడు వైఎస్‌జగన్‌కూడా ముఖ్యమంత్రిగా పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఏడీసీసీ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, బోయ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామకృష్ణ, జెడ్పీటీసీ నరసింహమూర్తి, కౌన్సిలర్ నాగేంద్ర, వైస్ ఎంపీపీ నరసింహమూర్తి, స్థానిక నాయకులు శ్రీరాములు, రంగనాథ్, అంజలి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర రూరల్: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం కదిరేపల్లిలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వైబీ హళ్లిలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గుడిబండ: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, సర్పంచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నాగన్న, వైస్ ఎంపీపీ శివ, ఎంపీటీసీ సభ్యుడు కరియన్న, నాయకులు రామచంద్ర, యువరాజు, రాయుడు పాల్గొన్నారు.

అగళి: ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సజీవంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో వైఎస్సార్ సజీవంగా ఉన్నారని కొనియాడారు. జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు మాట్లాడుతూ జనరంజక పాలన అందించిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు.అనంతరం అన్నదానం చేశారు. మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, ఎంపీపీ భర్త కామరాజు పాల్గొన్నారు.

అమరాపురం: స్థానిక శిర రోడ్డులోని వైఎస్సార్ సర్కిల్ వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వాగేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు జయరామప్ప, హనుమంతరాయ, ధనుంజయ, కెంచప్ప, మాజీ కుంచిటి వక్కలిగ డైరెక్టర్ వీరక్యాతరాయ, సర్పంచులు, సీనియర్ నాయకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రొళ్ల: మండల కేంద్రంలోని బస్టాండ్‌తో పాటు పిల్లిగుండ్ల క్రాస్‌లో సోమవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, ఎంపీపీ భర్త విజయరంగేగౌడ, నాయకులు ప్రకాష్, నగేష్‌రంగారెడ్డి, శ్రీరామప్ప, చిన్నరంగప్ప, సదాశివప్ప, యర్రగుంటప్ప, శశికుమార్, దయానంద్, దేవరాజు, రవికుమార్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిడుగల్ దుర్గం అభివృద్ధికి కృషి


వేడుకలను ప్రారంభిస్తున్న ఎంపీ గోవింద కారజోళ

పావగడ: నొళంబ అరసులు ఏలిన చారిత్రాత్మక నిడుగల్ దుర్గాన్ని హంపి, బాదామి, పట్టదకల్లు, హొయ్సళ ప్రాంతాల్లా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని చిత్రదుర్గం ఎంపీ గోవింద కారజోళ తెలిపాడు. నిడుగల్ దుర్గం ఉత్సవాలు సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిడుగల్ అభివృద్ధికి తన తో పాటు స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్ సైతం కృషి చేయాలన్నారు. అయితే 10 వేల ఎకరాల్లో నిడుగల్ దుర్గం విస్తరించడంతో నిడుగల్‌ను ప్రభుత్వం అరణ్య ప్రాంతంగా గుర్తించిందని, దీంతో నిడుగల్ దుర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలు కాదన్నారు. కాని కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ అధికారులతో మాట్లాడి నిడుగల్ దుర్గాన్ని ఎలాగైనా పర్యాటక కేంద్రంగా మార్చడానికి కృషి చేస్తానన్నారు. నిడుగల్ ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు చేపడతానన్నారు. వచ్చే ఏడాది నుంచి తన వంతుగా ఎంపీ నిధుల్లో రూ.5 లక్షలు ఉత్సవాల ఖర్చుకు కేటాయిస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్ మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులతో మాట్లాడి నిడుగల్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తానన్నారు. వచ్చే ఏడాది నిర్వహించే నిడుగల్ ఉత్సవాల ఖర్చుకు తన వంతుగా రూ.10 లక్షలు అందిస్తానన్నారు. కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, మున్సిపల్ చైర్మన్ రాజేశ్, పాశేగార్ లోకేశ్ తదితర వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఐసీఎండీఏ కోఆర్డినేటర్‌గా చంద్రభాను

హిందూపురం టౌన్: పట్టణానికి చెందిన అభిజ్ఞ నృత్యాలయం గురువు చంద్రభాను చతుర్వేది ఇంటర్నేషనల్ కర్ణాటిక్ మెజీషియన్ అండ్ డాన్సర్స్ అసోసియేషన్ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా కల్చరల్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. కాశీలో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఆదివారం రాత్రి సంగీత నృత్య మహోత్సవం నిర్వహించగా.. మృదంగ విద్వాంసుడు పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా చంద్రభాను కోర్డినేటర్‌గా నియామక పత్రాన్ని అందుకున్నారు. అలాగే కాశీలో కూచిపూడి, భరతనాట్యం, సంగీత కళాకారులు 9 వేల మందితో ప్రపంచ రికార్డు కార్యక్రమంలో హిందూపురానికి అభిజ్ఞ నృత్యాలయ విద్యార్థులు ఆద్య, రుహానిక, నేహాస్వి అధితి, ఇందుశ్రీ, తన్విత, భావన, సురువు శ్లోక, రశ్మిత, పోష్వికమేఘన, యోగ వర్షిని, లలితేష్ పాల్గొని అమెరికన్ బుక్ ఆఫ్ రికార్డు, తమిళనాడు ప్రభుత్వ ప్రశంసాపత్రం, కాశీ విశ్వనాథుని దేవస్థాన ప్రశంసాపత్రం అందుకున్నారు.

సంక్షిప్త సమాచారం

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పెనుకొండ: పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ స్టేట్ కౌన్సిలర్ జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయ విధానాలు వద్దని, ఉద్యోగ ఉపాధ్యాయుల 20 ఏళ్ల కోరికను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెనుకొండ జోన్‌లోని సోమందేపల్లి, రొద్దం, పెనుకొండ మండలాల కార్యకర్తలు హాజరై తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందించారు. ఏపీటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, చంద్రమౌళి, సంజీవరాయుడు, చంద్ర, గోపాల్, శివన్న, శ్రీనివాసులు, రంగేష్‌కుమార్, రామాంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

హిందూపురం: సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో 50వ రోజు పురస్కరించుకుని స్థానిక రైల్వేస్టేషన్‌రోడ్డులో 301 మందికి అన్నసంతర్పణ చేశారు. న్యాయవాది సంపత్ రాజ్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అలాగే డీఏ శ్రీకాంత్ అన్నదాన సేవాకర్తలు అన్నదానం నిర్వహించారని సద్గురు యోగి నారాయణ సేవా సమితి ప్రెసిడెంట్ రవిశంకర్ తెలియజేశారు, కాగా గోకులం అండ్ ఫ్రెండ్స్ రూ.12 వేల విలువగల 101 ప్లేట్లు అందించారన్నారు. అలాగే ఎస్ఐ కళావతి, నారాయణరెడ్డి, సీహెచ్ నారాయణరావు ఒక్కొక్కరు 25 కేజీల బియ్యం ప్యాకెట్లు అందించారన్నారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

పెనుకొండ: పట్టణంలోని చెరువు రోడ్డుకు చెందిన ఉత్తప్ప భార్య రామలక్ష్మమ్మ (45) విద్యుదాఘాతంలో సోమవారం మృతి చెందింది.వివరాలు.. రామలక్ష్మమ్మ ఆకుకూరలు అమ్ముతూ జీవనం సాగిస్తోంది. పట్టణ సమీపంలోని షీఫారం వద్ద ఆకు కూరలు కోయడానికి వెళ్లగా ప్రమాద వశాత్తూ కరెంట్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే స్థానికులు ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రామలక్ష్మమ్మ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

నకిలీ పత్రాలతో భూమి విక్రయించారని ఫిర్యాదు

పెనుకొండ: నకిలీ పత్రాలతో తమ భూమిని అమ్మేశారని రొద్దం మండలం కోగిర గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి అనే రైతు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు.

8న మడకశిరలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

మడకశిర: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, ఇండోర్ స్టేడియంలో ఈనెల 8న యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు భూతన్న తెలిపారు. పట్టణంలోని ఇండోర్‌స్టేడియంలో సోమవారం పోటీలకు సంబధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులకు వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్ బాడ్మింటన్, క్యారమ్స్,100, 200 మీటర్ల రన్నింగ్ రేస్, 400 మీటర్ల వాకింగ్, షాట్‌పుట్, జావలిన్ త్రో తదితర పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. టోర్నీ కన్వీనర్లుగా తనతో పాటు యూటీఎఫ్ జిల్లా నాయకులు తాహిర్‌వలి,హరికృష్ణ వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. నాయకులు మాలింగప్ప, జోగప్ప, మూర్ల గిరియప్ప, సుదర్శన్, కదురన్న, వేదాచలం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.